ప్రతి కార్యకర్తకి టీడీపీ అండ : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రతీ కార్యకర్తకు టీడీపీ అండగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం అచ్చెన్నాయుడు నిమ్మాడ గ్రామంలో తన క్యాంపు కార్యాయలంలో ఉన్నారన్న విషయం తెలుసుకున్న కార్యకర్తలు, నాయకులు జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున ఆయన కలుసుకొని తమ సమస్యలు తెలియజేశారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన చేస్తుందని దీంతో ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలతోపాటు ప్రతీ కార్యకర్తకు, నాయకులకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే మరో రెండేళ్ళు ఓపిక పడితే మళ్ళీ టీడీపీ అధికారంలోకి వస్తుందని అప్పటివరకు ఈ సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలం రుంకుహనుమంతు పురం, దండుగోపాలపురం, లక్కివలస, పిట్టవానిపేట, టెక్కలి మేజరు పంచాయతీ గొల్లవీధికి చెందిన నాయకులు, కార్యకర్తలు అచ్చెన్నాయడును మర్యాద పూర్వకంగా కలిసి తమ తమ గ్రామ సమస్యలు తెలియ జేశారు. అంతకుముందు ఆయన టీడీపీ నాయకులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలువేసి నివాలులర్పించారు.

పారిశుధ్యంకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : పారిశుధ్యం కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ సర్పంచ్ కలింగపట్నం లక్ష్మీ అన్నారు. పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం, సంతబొమ్మాళి గ్రామపంచాయతీలో వెలమ వీధి కాలనీలో, కోండి వీధిలో పారిశుధ్యం కార్యక్రమం నిర్వహించారు. కాలువల పైకప్పులు తీసి కాలువల్లో పేరుకుపోయిన చెత్త తీయించారు. రెల్లివీధి కట్టవీధి మెయిన్‌రోడ్‌లో, మురికి కాలువలు పనులు చేయించారు. అలాగే సంతబొమ్మాళిలో పలేశ్వర స్వామి గుడి దగ్గరలో ఉన్న కనగుమ్మిలో ఉన్న గుర్రపు డెక్క, చుట్టూ ఉన్న జంగిల్ క్లినిగ్ చెయ్యడం జరిగింది. అలాగే వెంకటపురంలో కొత్తగా, ఎల్‌ఈడి వీధి లైట్‌లు ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో కళింగపట్నం అప్పారావు, వార్డు సభ్యులు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

‘ఉత్తరాంధ్ర గర్జన’ను విజయవంతం చేయాలి

మాజీ మంత్రి, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్ర ప్రజలు పాలనా వికేంద్రీకరణనే కోరుకుంటున్నారని, మాజీ మంత్రి, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఈ నెల 2వ తేదీన వైసిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర గర్జన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం కృష్ణదాస్ విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం పాలనా రాజధాని కావాల్సిన అవసరం ఉత్తరాంధ్ర జిల్లాలకు ఎక్కువగా ఉందన్నారు. ఏపి విభజన చట్టంలో పదేళ్ళు రాజధానిగా హైదరాబాద్ ఉండగా అది వదిలేసి, చంద్రబాబు మూడు నెలల్లో వచ్చేశారని తెలిపారు. శివరామకృష్ణ కమిటీ పెద్ద రాజధాని వద్దని సలహా ఇస్తే, చంద్రబాబు తాబేదారులు చెప్పే విజయవాడ-గుంటూరులో అసలు రాజధాని వద్దన్నారని అన్నారు. దేశంలో చాలా రాష్ట్రాలలో హైకోర్టు ఒక దగ్గర, పరిపాలనా రాజధాని ఒక దగ్గర ఉన్నాయని, అలాంటప్పుడు రాష్ట్రంలో మూడు రాజధానులుంటే ప్రతిపక్ష పార్టీలకు ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. విశాఖ రాజధానికి మద్ధతుగా జరుగుతున్న ఉత్తరాంధ్ర గర్జనలో ప్రతీ ఒక్కరూ పాలుపంచుకోవాలని కోరారు. పట్టణంలో ఉదయం 9గంటకు శ్రీ పైడితల్లి అమ్మవారు ఆలయం నుండి ఎంపిడివో కార్యాలయం వరకూ విశాఖ గర్జన కార్యక్రమం సాగుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బుర్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, పొట్నూరు సాయిప్రసాద్, సదాశివుని కృష్ణ, నాగవంశం శ్రీనివాస్, అంధవరపు పాపారావు, దండి జయప్రకాష్, పెద్దిరెడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 7లోగా పట్టభద్రుల ఓటర్ నమోదు చేసుకోవాలి : జెడ్పీ సీఈఓ

విశాలాంధ్ర-హిరమండలం : పట్టభద్రుల ఓటు హక్కు కావాలంటే ఈనెల 7వ తేదిలోపే ఎంపీడీఓ కార్యాలయంలోగాని, తహసీల్దార్ కార్యాలయంలోగాని మీసేవలోగాని ఎక్కడైనా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఓటు హక్కు పొందవచ్చని పాతపట్నం నియోజకవర్గ పట్టభద్రుల ఎన్నికల అధికారి, జెడ్పి సీఈఓ రావాడ వెంకట రమణ కోరారు. ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మధ్యాహ్నం పంచాయతీ సెక్రెటరీలు, సచివాలయ సిబ్బంది తో కలిసి సమావేశం నిర్వ హించారు. మండలంలో 13 సచివాలయలు ఉన్నాయ్ ఒక్కో సచివాలయం నుంచి కనీసం 30 మందిని నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఉండి కూడా చాలా తక్కువమంది పట్టభద్రులు నమోదు చేసుకున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ బొడ్డేపల్లి శైలజ, తహసీల్దార్ బి.మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతాయుతంగా పనులు జరిపించండి : డ్వామా పీడీ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధిదారులకు తగిన లబ్ధిని చేకూర్చడనాకి క్షేత్రస్థాయి సిబ్బంది నిస్పక్షపాతంగా వ్యవహరించాలని డ్వామా పిడి. జీ.వి.చిట్టిరాజు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో మంగళవారం సమీక్ష నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ బుధవారం నుండి మండలంలో అన్ని పంచాయతీల్లోనూ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని, ప్రతి పంచాయతీలోనూ కనీసం 50మంది వేతనదారులకు ఉపాధిని చూపించాలన్నారు. పనులు నాణ్యతాయుతంగా ఉండాలని, ఖండిత కథకాలు, ఇంకుడు గుంతలు, ప్లాంటేషన్, ఇతర ప్రత్యామ్నాయ పనులను చేపట్టాలని ఆదేశించారు. త్వరలో జిల్లాకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధిశాఖ కమిషనర్ రానున్న నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, మండలస్థాయిలో, పంచాయతీ స్థాయిలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్లానింగ్ ప్రక్రియలో భాగంగా లేబర్ బడ్జెట్ తయారీలో పనుల కొరత లేకుండా అంచనాలను రూపొందించాలన్నారు. శత శాతం మొక్కలు క్షేత్రస్థాయిలో ఉండాలని, ఇందుకు సంబంధించి సామాజిక తనిఖీలో ఎటువంటి ఫిర్యాదు వచ్చిన నిధులను రికవరీ చేస్తామని హెచ్చరించారు. సగటు వేతనం పెంపుదలపై సిబ్బంది ప్రధానంగా దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీడి అమ్మినాయుడు, ఏపీవో, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు భేఖాతరు

చోద్యం చూస్తున్న స్థానిక అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో పెద్దఎత్తున వెలసిన గ్రానైట్ పరిశ్రమల వ్యర్థాలు గతంలో కంపెనీ యాజమాన్యాలు ఎక్కడికక్కడ వేయటంతో కొందరు స్థానికులు హరిత ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడంతో ఆ వ్యర్థాలు వేసిన వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది ట్రిబ్యునల్. ఆ సమయంలో స్థానిక యంత్రాంగం కూడా హడావిడి చేసి ఆ వ్యర్థాలను అక్కడ నుంచి వేరే చోటుకు వేయించి చేతులు దులుపుకుంది. మరలా గ్రానైట్ పరిశ్రమల వ్యర్థాలు గతంలో మాదిరిగానే ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. దానికి నిదర్శనం కోటబొమ్మాళి మండలం చిన్నబమ్మిడి నుంచి సుబ్బారావుపేట వైపు ఎన్‌హెచ్-16కి అనుకొని ఖాళీ స్థలంలో గ్రానైట్ వ్యర్థాలు పోగు చేసి చదును చేస్తున్నారు. ఆ స్థలానికి ఆనుకొని చెరువు కూడా ఉండటం చూస్తుంటే స్థానిక అధికారులు ఏమిచేస్తున్నట్లు అని స్థానికులు వాపోతున్నారు.

ఉపాధి పనులపై సమీక్ష

విశాలాంధ్ర-కంచిలి : మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులు జరిగేలా చూడాలని డ్వామా పిడి చిట్టి రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి సిబ్బంది, మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యం నెరవేరేందుకు అన్ని పంచాయతీల్లో పనులు జరిగేలా చూడాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులపై సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడి అమ్మి నాయుడు, ఏపీవో ధనంజయ, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండలానికి చెందిన టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేనూ పాతపట్నం నుండి పోటీ చేస్తా..!

పలు గ్రామాల పర్యటనలో ‘సిరిపురం’

విశాలాంధ్ర-కొత్తూరు : రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటాను. ఏ పార్టీ లేక ఇండిపెండెంట్‌గా అనేది కాలమే నిర్ణయిస్తుందని పాతపట్నంకు చెందిన పారిశ్రామిక వేత్త, కార్పొరేట్ ఉన్నతాధికారిగా ఉద్యోగంచేసి స్వచ్ఛంద విరమణ చేసిన సిరిపురం తేజాస్వరరావు అన్నారు, మంగళవారం ఆయన పొన్నుటూర్, కురిగాం, మాకువరం, కొద్దిగాం, బలద,కడుం, కౌశల్యాపురం గ్రామాల్లో ఇంటింటికి సిరిపురం అనే కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందితే నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాల కార్యచరణను తెలియజేసే వివరాలతో కూడిన కరపత్రాలను సిరిపురం టీమ్ సభ్యులు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ పర్యటనలో ఆయన వెంటధారపు గోవింద్ నాయుడు, పడాల షణ్ముఖరావు, మామిడి చిన్నబాబు, పి.తిరుపతి రావు రాజారావు,మామిడి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పలాస వైసీపీలో గందరగోళ పరిస్థితులు : కార్యకర్తల్లో ఆందోళనలు

విశాలాంధ్ర-పలాస : పలాస నియోజకవర్గం వైసీపీ పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన దానికి ఆ పార్టీ చర్యలే కారణమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇక్కడ వైసీపీ పార్టీలో పరిస్థితులిలా దాపురించడానికి కారణాలు, కారకులు ఎవరనేది ప్రశ్న ఉదయించే పరిస్థితులు కనిపిస్తున్నప్పటికీ పార్టీ పరిస్థితిని చక్కదిద్దేందుకు అధిష్టాన వర్గం చర్యలు చేపట్టకపోవడంతో కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. మరో 15 నెలల్లో ఎన్నికలు వచ్చే పరిస్థితులు సమీపిస్తుండడంతో రాబోయే ఎన్నికల్లో భారీగా నష్టం వాటిల్లే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆ పార్టీ శ్రేణులే భావిస్తున్నారు. 2011 సంవత్సరంలో పార్టీ ఆవిర్భావం నుంచి 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న పూర్వపు కేడరంతా ప్రస్తుతం జరుగుతున్న పరిణా మాలు చూస్తూ మౌనంగా ఉన్నారు. నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు గుప్పుమంటున్నాయి. రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును వ్యతిరేకించే వారంతా ఒక కూటమిగా తయారయ్యారు. ప్రాంతాలవారీగా సమావేశాలు బాహాటంగానే నిర్వహిస్తున్నారు. ఇక్కడ పార్టీ నాయకత్వాన్ని మార్చాలంటూ డిమాండ్ చేసే పరిస్థితులకు అసమ్మతి కూటమి బలంగా తయారవుతుంది. నియోజకవర్గంలో ఇప్పుడు పార్టీ పరిస్థితిని పరిశీలిస్తే 2019 తరువాత జంపింగ్ కేడరే కనిపిస్తున్నారు తప్పా పాత కేడరు కనిపించే పరిస్థితులు లేవు. మంత్రి కూడా పాత కేడర్‌ను దూరంగా ఉంచడం వెనుక కారణాలు ఏమిటనేది అంతు బట్టడం లేదు. నియోజకవర్గంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తోపాటు పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాల్లోను, జంట పట్టణాల్లోను ఇంతవరకు పార్టీ కమిటీలు కొత్తగా ఏర్పాటు చేయలేదు. అనుబంధ విభాగాలకు సంబంధించి కమిటీలు కూడా కొత్తగా లేవు. పాత కమిటీలే కొనసాగుతున్నాయి. పార్టీ ప్లీనరీ తరువాత కొత్తగా కమిటీలు వేయవల్సి ఉన్నా ఆ దిశగా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. పార్టీ అధిష్టానవర్గం కూడా పట్టించు కోవడం లేదు. పార్టీ పరిస్థితి ఇలా ఉంటే మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఇటీవలికాలంలో వివాదాస్పదంగా తయారవుతున్నారు. గతంలో కమ్యూనిస్టు పార్టీలను విమర్శించి ఆ పార్టీలను దూరం చేసుకున్నారు. ఇప్పుడు భావనపాడు పోర్టు సమావేశంలో ఒక దినపత్రిక విలేకరిని వేదిక వద్దకు పిలిచి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇష్టం వచ్చినట్లు విమర్శించారు. ఇప్పుడు జర్నలిస్టులకు దూరమయ్యే పరిస్థితులను కల్పించుకుంటున్నారు. ఇలా వివిధ వర్గాలకు మంత్రి ఎందుకు దూరం చేసుకుంటున్నారో ఆయనకే తెలియాలి. వైద్య నిపుణుడుగా మేధావిగా ఉన్న మంత్రి ఎందుకు వివాదాస్పదంగా తయారవుతున్నారో అంతుబట్టని ప్రశ్నగా మారింది. గత ఎన్నికల్లో డాక్టర్ సీదిరి విజయానికి కృషి చేసిన సీనియర్ నాయకులందరు ప్రస్తుతం ఆయనకు దూరంగా ఉన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షునిగా ప్రస్తుతం దువ్వాడ శ్రీకాంత్ కొనసాగుతున్నా ఆయనకు తప్పించి మరొకరికి ఆ పదవి కట్టబెట్టేందుకు నాయకులే కరువయ్యారు. ఇటీవల జరిగిన ప్లీనరీ సమావేశంలో మందస మండలంలో 50వేల మెజార్టీ చేస్తామని ఆ మండల నాయకులు, పలాస మండలంలో 20వేలు మెజార్టీ తీసుకొస్తామని ఈ మండల నాయకులు, మున్సిపాలిటీలో 20వేల మెజార్టీ తీసుకువస్తామని మున్సిపాలిటీ వైసీపీ నాయకులు పేర్కొనడం చూస్తుంటే ఎవరూ కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కనిపించడంలేదని కేవలం మంత్రి మెప్పుకోసమే ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుందని వైసీపీ సీనియర్ కార్యకర్తలు వాపోతున్నారు. ఏదిఏమైనా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విజయానికి ఓటర్లే ప్రధాన భూమిక పోషిస్తారు. అయితే వారు ఎవరి వైపు, ఏ పార్టీ వైపు మొగ్గ చూపిస్తారో రాబోయే ఎన్నికల్లో తేటతెల్లమవుతోంది.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పలువురి ఘన నివాళి

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్: అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ కొనియాడారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు రెండు నెలలపాటు ఉపవాసముంటూ దీక్ష చేయగా కేంద్ర ప్రభుత్వం భాషా ప్రయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించిందన్నారు. ఆయన చేసిన త్యాగంవలన రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి సేవలు అందించాలన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదామన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని రాష్ట్రమంతటా జరుపుకుంటున్నామన్నారు. పొట్టి శ్రీరాములు ఆమరణదీక్ష వలన ఏపీ రాష్ట్రం ఏర్పడిందని, ఆయన త్యాగాలను మరువలేనివన్నారు. అంతకు ముందు జాతీయ జెండాను కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ బి.శాంతి, డిఎస్‌ఓ వెంకటరమణ, హౌసింగ్ పీడీ గణపతి, సర్వే ఎడి ప్రభాకరరావు, పరిపాలనాధికారి రాజేశ్వరరావు, ఆయా విభాగాల పర్యవేక్షులు శేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి ఆశయ సాధనలో నడవాలి - జిల్లా ఎస్పీ

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : అమరజీవి శ్రీ పొట్టి

శ్రీరాములు ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎస్పీ జి.ఆర్ రాధిక పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో, స్థానిక పి.ఎస్.ఆర్ కూడలి వద్ద శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎస్.పి జి.ఆర్.రాధిక పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు 58 రోజుల పాటు పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగానికి పూనుకుని ఆంధ్రరాష్ట్రం కోసం అసువులుబాసి అమరజీవి అయిన మహనీయులని కొనియాడారు. తెలుగు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనలో శ్రీపొట్టి శ్రీరాములు చూపిన అంకితభావం, దృఢ సంకల్పం ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని ఉద్బోధించారు. తెలుగు రాష్ట్ర చరిత్ర, సంస్కృతిని పిల్లలకు తెలియజేయాలని సూచించారు. పొట్టి శ్రీరాములు సిద్ధాంతాలు ఆశయాలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఎం నాగ మణికంఠ, ఆదనపు ఎస్పీలు, కె.శ్రీనివాసరావు, టి.పి. విఠలేశ్వరరావు, డిఎస్పీ ఎం. మహేంద్ర,సి హెచ్ ప్రసాదరావు,జి.శ్రీనివాసరావు, ఎస్.వాసుదేవ్, బాలరాజు, పరిపాలన అధికారి ఎం.శివరామరాజు, సిఐలు, ఆర్‌ఐలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమరజీవి స్ఫూర్తితో వెనుకబాటుతనంపై పోరుబాట : స్పీకర్ తమ్మినేని

ఆమదాలవలసలో : వెనుకబాటుతనంపై పోరుబాటలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ఉద్యమిద్దామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ దరి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆనాడు భాషాప్రయుక్త రాష్ట్ర సాధనకై ప్రాణాలర్పించిన అమరజీవి తెగువను స్మరించుకుంటూ ప్రాంతీయ వెనుకబాటుతనం రూపుమాపడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల ఏర్పాటుకు సంఘీభావంగా అందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిషనరు ఎం.రవిసుధాకర్, ఏ.ఈ కె.అప్పలనాయుడు, సాహిత్య అకాడమీ డైరెక్టర్ జె.జె మోహనరావు, నాయకులు బి.రమేష్ కుమార్, పి.శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, బి.చిన్నంనాయుడు, డి.శ్యామలరావు, ఎస్.కామేశ్వరరావు, ఎం.రమేష్, పి.చిన్నారావు, పి.తాతయ్యలు, ఏ.రామకృష్ణ, అప్పల నరసయ్య, బి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో : నగరంలోని గాంధీ

మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మన భాస్కర్, జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్.ఎస్.గుప్త, కార్యదర్శి కాపుగంటి సంతోష్ బృందం పూలమాలలు వేశారు. తెలుగువారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు పోరాడిన పొట్టి శ్రీరాములు ప్రతి ఒక్కరి హృదయాల్లో ఎప్పటికీ సజీవంగా ఉంటారన్నారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రిలో పేదలకు ఆహారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి పూస నగేష్, పట్టణ అవోపా అధ్యక్షుడు బలభద్రుని సత్యమూర్తి, మాటూరు దీపక్, మగటపల్లి నానాజీ, మామిడిపాక శ్రీనివాస రావు, పూసర్ల వెంకటరాజు తదితరులున్నారు.

కోటబొమ్మాళిలో : తెలుగు వారికి ప్రత్యేక

రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను తృణపాయంగా అర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణింకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో జెడ్‌పీటీసీ దుబ్బ వెంకటరావుతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దేశంలో బాటలు వేసిన ఆ మహాశయున్ని స్మరించుకుంటూ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని మళ్లీ కొనసాగించటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎస్.హేమ సుందరరాజు, సర్పంచ్ పేడాడ వెంకటరావు, తర్ర రమణ, తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో : తెలుగు ప్రజలందరికి

చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీరాములు చిత్రపటానికి మండల పరిషత్ కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠినమైన నిరాహారదీక్షను కొనసాగించి ప్రజల కోసం అసువులు బాసిన మహనీయుడు శ్రీరాములని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బెందాళం వెంకటరమణ, ఎఇ రమేష్, ఎంపిటిసి పొడుగు కామేష్, సర్పంచ్ నగిరి ప్రభావతమ్మ, ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, తోట ఢిల్లీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

ఐటీడీఏ పీఓ నవ్య

విశాలాంధ్ర-సీతంపేట: విద్యార్థుల్లో శాస్త్ర మరియు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి నవ్య తెలిపారు. సోమవారం హడ్డుబంగి మరియు పూతికవలస బాలికల ఆశ్రమ పాఠశాలలో అటల్ టింకరింగ్ లేబ్ ను పిఓ ప్రారంభించారు. రోబోటిక్స్, టెలిస్కోప్, 3డి డెవలపర్, డ్రోన్ పరికరాలపై విద్యార్థులకు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. నేటి సమాజంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహనా చాలా ముఖ్యమని దానిపై ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం పూతిక వలస ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులనుతో కలిపి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ ఓఎస్డి యుగంధర్, ఏఎంవో కోటి బాబు, సీఎంఓ చిరంజీవులు, జిసిడిఓ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు ఉమా వాణి, శారద పాల్గొన్నారు.

ఆకెళ్ళ ఫణికుమార్ శర్మకి అమెరికా గౌరవ డాక్టరేట్



విశాలాంధ్ర-రణస్థలం : అంతర్జాతీయ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ (ఐఎస్‌సియుఎస్‌ఎ) ప్రధానం చేసే అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డుల్లో ఒకటైన సెనేట్ అమెరికన్ గౌరవ డాక్టరేట్ (హెూనరిస్ కాసా) శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడిభీమవరంనకు చెందిన జ్యోతిష సిద్ధాంతి “దైవజ్ఞరత్న” శ్రీ ఆకెళ్ళ ఫణి కుమార్‌శర్మకి దక్కింది. ఈమేరకు ఈయన అమెరికా బయలుదేరి వెళ్లి ఈ అవార్డ్‌ను తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధారణమైన జ్యోతిష విద్య లేదా ఆధ్యాత్మిక, సామాజిక సేవలను అందించిన వ్యక్తులకు, ప్రత్యేకించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జ్యోతిష్యశాస్త్ర రంగంలో ఔచిత్యం ప్రాముఖ్యత కలిగిన నిపుణలకే ఈ డాక్టరేట్ ఇస్తారని చెప్పారు. ఈ ప్రక్రియలో భాగంగా నా పేరును సెనేట్ అమెరికన్ గౌరవ డాక్టరేట్ కమిటీ పరిశీలించి ఎంపిక చేసిందని, ఈ డాక్టరేట్ అవార్డుకి ఎంపిక కావడం అంత ఆషామాషీ కాదని చెప్పారు. జ్యోతిష్యంలో పలు ప్రామాణికమైన ప్రమాణాలు కలిగిన పరిశోధనలు చేసిన వ్యక్తులకు మాత్రమే ఈ అవార్డు దక్కుతుందని చెప్పారు. జ్యోతిష్యశాస్త్ర సంక్షేమానికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన వ్యక్తులై ఉండాలని, వారిచ్చిన అంశాల్లో భాగంగా అమెరికన్ గౌరవ డాక్టరేట్‌కి దరఖాస్తు చేయగా తమ సేవలను గుర్తించిన కమిటీ, బోర్డ్ ఆఫ్ మెంబర్స్ తనను ఈ అవార్డ్ కోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ అవార్డును గత నెల అక్టోబర్ 30వ తేదీని అమెరికా కన్ఫర్స్ కమిటీ మీటింగ్‌లో తీసుకున్నట్లు చెప్పారు.

త్వరలో పొందూరులో కోర్టు భవనాల నిర్మాణం

హైకోర్టు జడ్జి వెంకటరమణ

విశాలాంధ్ర-పొందూరు : మండల కేంద్రంలో అతిత్వరలో కోర్టు భవనం, క్వార్టర్స్ నిర్మాణాలు ప్రారంభమవుతాయని హైకోర్టు జడ్జి జస్టిస్ దుప్పల వెంకటరమణ తెలిపారు. మండలం చినబొడ్డేపల్లి గ్రామంలో మంగళవారం విలేఖరులతో తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక కారణాలతో నిర్మానాలు జరగడం లేదని ప్రతిపాదనలు ఆధారంగా అనుమతులు మంజూరైన వెంటనే నిర్మానానికి ఆదేశాలు వెళతాయన్నారు. కోర్టు భవనం ప్రారంబానికి ఖచ్చితంగా తాను వస్తానన్నారు. కోర్టుల్లో ఉన్న కేసులు పరిష్కారానికి లోబడి వినియోగించుకోవాలని సూచించారు. పోలీసులు, గ్రామ పెద్దలు లోక్‌అధాలత్‌ల ప్రయోజనాలను వివరించి కేసుల పరిష్కారానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా జడ్జి జస్టిస్ జి.గోపి ఆధ్వర్యంలో జస్టిస్ వెంకటరమణను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. హైకోర్టు జడ్జి వెంకటరమణతో పాటు జడ్జి జి.గోపి. సెకెండ్ జిల్లా ఎడిషనల్ జడ్జి జి.గోపి, ఏటీఎం కే.రాణి, రాజం సివిల్ జడ్జి పిబిఎస్‌వి కృష్ణ,సాయి తేజ రాజంబార్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ అన్న రమణ రమణమూర్తి తాసిల్దార్ గణపతి న్యాయవాదులు పాల్గొన్నారు.

మంత్రి అప్పలరాజు తీరుపై టెక్కలి ప్రెస్‌క్లబ్ ఖండన

విశాలాంధ్ర-టెక్కలి : మత్స్య, పశు సంరక్షణ శాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు వ్యవహరించిన తీరుపై టెక్కలి ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది ఈ మేరకు టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సింగరావు ఒక ప్రకటన చేస్తూ జర్నలిస్టును నిలబెట్టి ప్రశ్నించి అవమానపరిచే తీరును రాజ్యాంగ పదవులలో ఉన్న ఉన్నతస్థాయి వ్యక్తులు ఈ విధంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. జర్నలిస్టు ఏదైనా తప్పుడు రాతలు రాస్తే దాన్ని ఖండించేందుకు చట్టాలు కోర్టులు ఉన్నాయని ఈ విధంగా సమాజం ముందు నిలబెట్టి ప్రశ్నించడం సరికాదని అన్నారు. పదవులు ఎవరికి శాశ్వతం కాదని రేపు మళ్లీ ఆ జర్నలిస్టులే ప్రతి ఒక్కరికి అవసరం ఉంటారని గుర్తుంచుకోవాలని అన్నారు. గతంలో అదే జర్నలిస్టులకు బ్రతిమలాడి కూర్చుండబెట్టి వార్తలు రాయండని చెప్పిన సంఘటనలు ఎన్నో గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాని కించపరిచే వ్యాఖ్యలు మానుకోవాలని కోరారు.

జాడుపూడి రైల్వే స్టేషన్‌ను రైల్వే డీఆర్‌ఎం సందర్శన

విశాలాంధ్ర -కవిటి: మండలంలోని జాడుపూడి రైల్వే స్టేషన్ను ఖుర్దా డిఆర్‌ఎం రింకేష్ రాయ్ సందర్శించారు. ఇటీవల ఖుర్దా డివిజన్ రైల్వే సమావేశంలో జాడుపూడి రైల్వే స్టేషన్ సమస్యలు గుర్చి రైల్వే డిఆర్‌ఎం తో ఎంపీ రామ్మోహన్ నాయుడు చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం జాడుపూడి రైల్వే స్టేషన్ లో అసంపూర్తిగా ఉన్న రైల్వే బ్రిడ్జినీ పరిశీలించారు. గ్రామస్తులతోపాటు ప్రయాణికులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైలు నిలుపుదల చేయాలని స్థానికులతో పాటు ప్రయాణికులు డిఆర్‌ఎంకు విన్నవించారు. ఈ విషయంపై డిఆర్‌ఎం స్పందిస్తూ తక్షణమే జాడుపూడి రైల్వేస్టేషన్‌లో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు తెలుగుదేశం పార్టీ నాయకులు బాసుదేవ్ రౌలో, సంతోష్ కుమార్ పట్నాయక్, మణి చంద్ర ప్రకాష్, గ్రామస్తులతో పాటు ప్రయాణికులు అభినందనలు తెలియజేశారు.

ఆరోగ్యశ్రీ పేద ప్రజలకు ఒక వరం

విశాలాంధ్ర-పాలకొండ: ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు ఒక వరంలాంటివని ఐటీడీఏ పీవో బి.నవ్య అన్నారు. మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో సీతంపేట పరిధిలో బాలికల హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న సవర భవానీ విశాఖలో స్టార్ పినాకిల్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్స చేసుకున్నారని, తదుపరి వైద్యం కోసం ఏరియా ఆసుపత్రిలో ఉన్న భవానీని, పీవో నవ్య మంగళవారం పరామర్శించారు. ఆమెతోపాటు ఆసుపత్రి సూరింటెండెంట్ జె. రవీంద్రకుమార్, సీతంపేట బాలికల పాఠశాల హెచ్‌ఎం లిల్లీరాణి, తదితరులు ఉన్నారు.

ప్రజల దీవెనలే విజయాలకు నాంది : మంత్రి సీదిరి

విశాలాంధ్ర-పలాస : ప్రజల దీవెనలే తన విజయానికి నాంది అని, ప్రజల అభివృద్ధి కోసమే తాను కృషి చేస్తున్నానని రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం మండలం అల్లుకోల పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నానని, ప్రజల అండదండలు కావాలని కోరారు. ఉద్దానం కిడ్నీ సమస్య రూపుమాపేందుకు 200 పడకల ఆసుపత్రితో పాటు కిడ్నీ పరిశోధన కేంద్రం నిర్మిస్తున్నామని, త్వరలో పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి అందుతోందని, తన పర్యటనలో ప్రజలు చూపించే అభిమానమే తనకు మరింత బలం చేకూరుస్తున్నారని పేర్కొన్నారు. నాడు నేడు పథకం నిధులతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అందుతున్నాయో లేదో అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దువ్వాడ వామాక్షి రవికుమార్, ఎంపిటిసి తలగాన శ్రీరాములు, ఎంపిపి ఉంగ ప్రవీణ, పిఏసిఎస్ అధ్యక్షులు పైల చిట్టిబాబు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, వైసీపీ నాయకులు చింతాడ మాధవరావు, గొర్లె వేణుగోపాల్, మామిడి నర్సింహమూర్తి, ఎంపిడివో రమేష్‌నాయుడు, తహశీల్దార్ మధుసూధనరావు, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

స్టేట్ క్వాలిఫైడ్ బ్యాడ్మింటన్ అంపైర్‌గా తుంగాన శరత్

విశాలాంధ్ర-కవిటి : మండలానికి చెందిన బ్యాట్మింటన్ క్రీడాకారుడు తుంగాన శరత్ స్టేట్ క్వాలిఫైడ్ బ్యాడ్మింటన్ అంపైర్‌గా వ్యవహరిస్తున్నట్లు డిస్టిక్ బ్యాట్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తమరాల జయరామ్ తెలిపారు. అక్టోబర్ 31 నుండి నవంబర్ 6వ తేదీ వరకు విశాఖప్నం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జరుగుచున్న ఆల్ ఇండియా సీనియర్ పురుషులు, మహిళలు సింగల్స్, డబుల్స్, మిక్సుడబల్ బాడ్మింటన్ పోటీలకు అంపైర్ గా తుంగాన శరత్ వ్యవహరిస్తున్నారు.కవిటి ఇండోర్ స్టేడియంకు చెందిన క్రీడాకారుడు స్టేట్ క్వాలిఫైడ్ బ్యాడ్మింటన్ అంపైర్‌గా కొనసాగుతూ ఉండటం గర్వకారణ మని జయరాం అన్నారు. స్టేట్ క్వాలిఫైడ్ బ్యాడ్మింటన్ అంపైర్‌గా తుంగాన శరత్ వ్యవహరించడం పట్ల ఉషోదయ బ్యాడ్మింటన్ చీఫ్ పాట్రన్ లోళ్ళ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ బెందాలం రమేష్, సెక్రెటరీ పాండవ చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ పొల్లయి ఉమామహేష్, ట్రెజరర్ఈశ్వర్ చంద్ర కుమార్ రౌలో, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు బి.రంగారావు, అరంగి మధు, ఆరంగి రాజు, పోల్లాయి లోకనాథం తదితరులు అభినందనలు తెలియజేశారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన చాలా గొప్పది

కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలల డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : స్థానిక కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఘనంగా జరిగాయి. ముందుగా కళాశాల డైరెక్టర్ బి.ఎస్. చక్రవర్తి అమరజీవికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్ గా మారిందన్నారు. కళాశాల ప్రధానోపాధ్యాయులు కే. శివ శంకర్ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అమరజీవి పొట్టి శ్రీరాములు గారి ఆలోచన నిజమైన రోజని, అందుకే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా ఈ రోజు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటప్పారావు, ఎన్ఎస్.ఎస్ పీవో దామోదర రావు, ఏపీవో మజ్జి శ్రీనివాసరావు, గ్రంధాలయాధికారి కమల్ కుమార్, బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి

విశాలాంధ్ర-పాలకొండ : నగర పంచాయతీలో చైర్‌పర్సన్ వై.రాధాకుమారి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు సేవలు రాష్ట్రానికి, దేశానికి ఎన్నో ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ కాంతారావు, నగర పంచాయతీ సిబ్బంది బాపినాయుడు, రమణమూర్తి, రాజేష్, బెహరా గోవర్ధనరావు, శ్రీకాంత్, మెప్మా ప్రసాద్, రమణమూర్తి, తదితరులు ఉన్నారు.

గ్రామంలో దురాక్రమణలు తొలగించాలి : తహసీల్దార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం గట్లపాడు గ్రామంలో దురాక్రమణలు తొలగించాలని స్థానిక తహసీల్దార్ జే.ఈశ్వరమ్మ తెలిపారు. గ్రామానికి చెందిన కొంతమంది జాయింట్ కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదు చేయటంతో అయన ఇచ్చిన ఆదేశఅనుశారం మంగళవారం అమె గట్లపాడు గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. అప్పటికే గ్రామంలో ప్రభుత్వ స్థలంలో కొంతమంది అక్రమణదారులు రేకులు షెడ్లు, పక్కా నివాస గృహాలను నిర్మించికున్నట్లు అమె గుర్తించారు. అయితే ప్రభుత్వ స్థలాలలో రేకుల షెడ్లు నిర్మాణాలు చేపట్టిన వాటిని వారం రోజుల్లో తొలగించాలని, లేదంటే తామే తొలగించాల్సి వస్తుందని అక్రమణ దారులకు హెచ్చరించారు. అయితే ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన పక్కా గృహాల పై జాయింట్ కలెక్టర్‌కు తెలియజేసి, ఆయన ఆదేశాలమేరకు తదుపరి చర్యలు తీసుకుంటాయని, అక్రమణదారులు ఎంతటి వారైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అమెతో పాటు డిప్యూటీ తహసీల్దార్ ఆర్.మధు, మండల, గ్రామ సర్వేర్లు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

నాడు-నేడు పనులను విద్యాశాఖాధికారి పరిశీలన

విశాలాంధ్ర-పాలకొండ:ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మన బడి, నాడు-నేడు పనులను మంగళవారం ఇంటర్‌మీడియట్ విద్యాశాఖ అధికారి మంజులవీణ పరిశీలన చేశారు. పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులు సక్రమంగా చేయాలన్నారు. రానున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు బాగా చదువుకునేందుకు సన్నద్ధం కావాలని, ఉత్తీర్ణత శాతం సాధించాలని, బోధనా క్రమంలో అధ్యాపకులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధనలు చేయాలని సూచించారు. ఆమెతోపాటు ప్రిన్సిపాల్ కుమారస్వామి, బాలికల ప్రిన్సిపాల్ సత్యన్నారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెలమల అప్పారావు, అధ్యాపకులు దుప్పాడ శివకుమార్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

సోలార్‌తో ఎన్నో ఉపయోగాలు : నెడ్ కాప్ మేనేజర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : సోలార్‌తో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని నెడ్ కాప్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం మండలంలోని నైర గ్రామ సచివాలయానికి జిల్లా కలెక్టర్ 1,55,791 రూపాయల ప్రత్యేక నిధులతో మంజూరు చేసిన సౌర విద్యుత్ పరికరాలను (సోలార్ ప్లాంట్)ను శ్రీకాకుళం మండల అభివృద్ధి అధికారి రఘుతో కలిసి పరిశీ లించారు. సోలార్ విద్యుత్ అమరిక విధానాన్ని పరిశీలించారు. దానికి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు మంజూరు చేసిన ఎంపీ లాడ్స్ నిధుల నుండి సుమారు రెండు లక్షల రూపాయలతో ఎల్ఇడి లైట్‌ల అమరిక విధానాన్ని పరిశీలించి జిల్లా అధికార సుబ్రహ్మణ్యం సంతృప్తినీ వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ కే. సూర్యనారాయణ, సర్పంచ్ అరవల రామ ప్రతాప్, గ్రామపంచాయతీ కార్యదర్శి రవికాంత్, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ సునీల్, వెల్ఫేర్ అసిస్టెంట్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

'జంగిల్ క్లియర్' పనులు ప్రారంభం : ఎంపీపీ

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలోని రెడ్డికపేట నుండి బాలసీమ వరకూ ప్రమాదాలు నివారించేందుకే రహదారికి ఇరువైపులా జంగిల్ క్లియర్ పనులు ప్రారంభించామని ఎంపిపి, ఆరంగి మురళీధర్ అన్నారు.

మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్థుల అభ్యర్ధన మేరకు మండల పరిషత్ నిధులు రూ.1లక్షతో రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించిందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిపల్లి, దూకులపాడు పంచాయితీల సర్పంచ్‌లు, అవ్వ రవీంద్రరెడ్డి, అల్లు అసిరినాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-బూర్జ : మండలానికి చెందిన తోట వాడ పంచాయతీ పరిధి లోని రాజుపేట గ్రామం యాదవ వీధిలో కొత్తగా తాగునీటి బోరు ఏర్పాటు పనులను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి రాంబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మడి మాట్లాడుతూ ఈ పనులకు సంబంధించిన నిధులను డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎంఎఫ్) నుంచి సభాపతి తమ్మినేని సీతారాం మంజూరు చేశారని అన్నారు. సకాలంలో స్పందించి నిధులు సమకూర్చిన స్పీకర్ తమ్మినేనికి గ్రామస్థులు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆనందరావు, ఎంపీటీసీ సుధాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

నాసిరకం వారివిత్తనాలతో నష్టపోయిన రైతులు

పరిహారం చెల్లించాలంటూ మాజీ ఎమ్మెల్యే డిమాండ్

విశాలాంధ్ర-కొత్తూరు : రైతు భరోసా కేంద్రాలు నుండి కొనుగోలు చేసిన కొన్ని రకాల వారివిత్తానాలు నాణ్యత కొరవడింది దీంతో ఈ విత్తనాలు కొని పంటవేసిన రైతులు గోగ్గోలు పెడుతున్నారు. కేళిఎన్నులు, (చేను)" తో పంట నష్టపోయారు. వారికి పరిహారం ప్రభుత్వం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండలం వీరనారాయణపురం, కొద్దిగాం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలలో కొని వరి పంట వేసిన పొలాల ను రైతులతో వెళ్లి పంటను పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందివ్వలేని ప్రభుత్వం, రైతుల ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే కలమట అన్నారు. ఈ విత్తనాలు కొనివేసి నష్టపోయిన రైతులకు ఎకరా పంటకు కనీసం రూ.20 వేలు వంతున నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నాణ్యతలేని విత్తనాలతో పంట వేసి నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించిన బృందంలో టీడీపి రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ పలువురు ఆ పార్టి నాయకులు ఉన్నారు.

ఎల్ఐసీని నిర్వీర్యం చేయొద్దు

- ఐ.ఆర్.డీ.ఏ ద్వారా ప్రైవేటు సంస్థలతో కేంద్రం లాలూచీ
- ఎల్ఐసీతో దేశ ఆర్థిక వ్యవస్థ, ప్రగతి ముడిపడి ఉంది
- ఎంపీ రామ్మోహన్ నాయుడుకి ఉద్యోగ సంఘాల నాయకులు వినతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్: భారతదేశ భీమా దిగ్గజం మరియు భారతదేశ ఆర్థిక రంగానికి వెన్నుముక లాంటి భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్.ఐ.సి)ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడు తుందని ఎన్.ఎఫ్.ఐ.ఎఫ్.డబ్ల్యు.ఐ విశాఖపట్నం అధ్యక్షులు జేవీఎస్ఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఐఆర్డిఏ కొత్త విధానాల ద్వారా గత 66ఏళ్లగా పాలసీదారులకు విస్తృత సేవలందిస్తున్న ఏజెంట్ల మనుగడను కూడా దెబ్బతీసే విధంగా డైరెక్ట్ మార్కెటింగ్, బీమా సుగమ్ అనే కొత్తవిధానాలను అమలు చేసేందుకు సిద్ధమైందని మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఎల్ఐసి విశాఖపట్నం డివిజన్ పరిధిలోని వివిధ బ్రాంచీల వికాసాధికారులు మరియు ఎన్.ఎఫ్.ఐ.ఎఫ్.డబ్ల్యు.ఐ ఆధ్వర్యంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయిడు గారిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ సంస్థలకు కొమ్ముకాస్తు ఐఆర్డీఏ తీసుకొస్తున్న ఈ కొత్త విధానాల వల్ల ఇటు ఏజెంట్లకు అటు పాలసీదారులకు కూడా తీవ్ర నష్టం కలుగు తుందని ఎంపీకి వివరించారు. ఈ కొత్త విధానాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే విధంగా కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని, పార్లమెంటులో ఒత్తిడి తీసుకు రావాలని ఎంపీ రామ్మోహన్ నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై దేశవ్యాప్తంగా పార్లమెంటు సభ్యులకు విన్నవిస్తున్నట్లు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ రామ్మోహన్ మాట్లాడుతూ ఎల్ఐసీని నిర్వీర్యం చేసే చర్యలను ఖండిస్తూ.. ఎల్ఐసీ అభివృద్ధికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా అడ్డుకుంటామని భరోసా ఇచ్చినట్టు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘ ప్రతినిధులు రవికుమార్, కిషోర్, మధుబాబు, గోవిందరాజులు వివిధ బ్రాంచీల విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కంచిలి : స్థానిక తహసీల్దార్ హైమావతి ఆధ్వర్యంలో మంగళవారం కంచిలిలో ఓటర్ల నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఓటర్ల నమోదు కేంద్రాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు మండలంలోని వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీకి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అర్హులంతా తమ ఓటర్ల నమోదును చేయించుకోవాలని సూచించారు. నవంబర్ 4వ తేదీ సాయంత్రం వరకు ఓటర్ నమోదుకు అవకాశం ఉందని తెలిపారు.

జీవో 52ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-మందస: జీవో నెం.52ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆదివాసీ వికాస పరిషత్ అధ్యక్షుడు సవర జగన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలం కొయిటసాయి గ్రామంలో ఆదివాసీ వికాస పరిషత్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయి, వాల్మీకి, నకిలీ బెంతు ఒరియాలు గిరిజన తెగలో కలపాలనే చర్యలను వెంటనే నిలిపివేయాలన్నారు. ఈవిషయంలో వెనుకడుగు వేసేది లేదని, మరో ఉద్యమ చరిత్రను చూస్తారని అన్నారు. కార్యక్రమంలో గణేశ్వరరావు, నీలకంఠం, పాపారావు, డాంగువ, జీస్మాలు పాల్గొన్నారు.

నాడు-నేడుతో మన బడులు అభివృద్ధి : ఏపీఎం కూర్మారావు

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రభుత్వం నవరత్నాలతో పాటు, విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రస్తుతం నాడు-నేడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం ద్వారా గ్రామాల్లో ఉన్న మన బడులు అభివృద్ధి చెందుతున్నట్లు వైయస్సార్ క్రాంతి పదం అని స్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. గతంలో పాఠశాలలో మౌలిక వసతు లు మంచినీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ తదితర కనీస సౌకర్యాలు లేక పిల్లలు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు అని నేడు ప్రభుత్వం అన్ని విధాల మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ కార్పొ రేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తుండడంతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు విద్యనభ్యసించడానికి వీలు కలుగు తుందని తెలిపారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా రోజువారి మెనోపాటిస్తూ పౌష్టికాహారాన్ని పిల్లలకు అందిస్తున్నట్లు, దాని పర్యవేక్షణకై ఉపాధ్యాయు లతో పాటు పేరెంట్స్ కమిటీకి బాధ్యతలు అప్ప గించినట్లు తెలిపారు. జగనన్న విద్యా కానుక ద్వారా ప్రభుత్వ పాఠశాలలో పిల్ల లందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూని ఫాం, బూట్లు సాక్షులతో పాటు ఇంగ్లీష్ తెలుగు డిక్షనరీని కూడా అందిస్తున్నట్లు వివరించారు. అందుకే నేడు ప్రభుత్వ పాఠశాలలో పిల్లల జాయినింగ్ పెరిగినట్లు ఉత్తీర్ణత శాతం కూడా పెరిగినట్లు వివరించారు. ప్రతి గ్రామానికి పాఠశాలను దేవాలయంగా భావించినప్పుడు గ్రామంలో పిల్లల చదువుతోపాటు, సార్వతో ముఖ అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు.

బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ డిపార్ట్మెంట్ కస్టమ్స్ ఇన్స్‌స్పెక్టర్‌గా బొర్ర శ్రీదీప్తి

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బైరిపురం గ్రామానికి చెందిన బొర్ర శ్రీ దీప్తి బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ డిపార్ట్మెంట్ లో కస్టమ్స్ ఇన్స్పెక్టర్ (ప్రివెంటివ్ ఆఫీసర్)గా ఎంపిక అయినట్లు తల్లిదండ్రులు బొర్ర భారతి కీర్తి తెలిపారువిజయనగరం జేఎన్‌టియు నుండి 2017లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ (ఈ ఈ ఈ)లో పట్టభద్రులు అయ్యి తన ప్రస్థానాన్ని ప్రారంభించింది.ఎస్ ఎస్ సి సి సిజిఎల్ 2018 ద్వారా సిజిడిఏలో ఆడిటర్‌గా ఎంపికయ్యారు. 2019లో సిజిఎల్ అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ (ఏఏఒ) (గెజిటెడ్ పోస్ట్) పోస్టుకు నాలుగు మార్కుల తేడాతో కటాఫ్‌ను కోల్పోయారు.శ్రీ దీప్తి ప్రస్తుతం సిజిడిఏలో ఆడిటర్ గా విధులు నిర్వహిస్తూ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్సెస్ డిపార్ట్మెంట్ కస్టమ్స్ ఇన్స్పెక్టర్‌గా ఎంపిక అయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. సి.జి.యల్ 2018 నోటిఫికేషన్‌లో 06311 ర్యాంక్ సాధించి ఆడిటర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్‌కి ఎంపికయింది. చిన్ననాటి విద్యాభ్యాసంలో విశాఖపట్నం రవీంద్ర భారతి స్కూల్లో 10వ తరగతి 564 మార్కులు సాధించింది. విశాఖపట్నం శ్రీచైతన్యలో ఇంటర్మీడియట్ 966 మార్కులు సాధించింది. విజయ నగరం జె.ఎన్.టి.యులో బీటెక్ (ట్రిపుల్ ఈ) 70.2 శాతం మార్కులు సాధించి విద్యాభ్యాసం కొనసాగినట్లు తల్లిదండ్రులు తెలిపారు. శ్రీదీప్తి తల్లి భారతి ముత్యాల పేట ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. తండ్రి కీర్తి రైతు.స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన కంబైడ్ గ్రాడ్యుయేట్ లెవెల్(సి జి ఎల్) ఎగ్జామ్స్‌లో రెండుసార్లు ఉన్నత ఉద్యోగం సంపాదించి ఉద్దాన ప్రాంతం యువతలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన శ్రీదీప్తికి తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

ఆదర్శప్రాయుడు పొట్టి శ్రీరాములు

ఏపీజీబీసీ చైర్మన్ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి: నేటి యువతరానికి ఆదర్శప్రాయుడు పొట్టి శ్రీరాములు అని ఏపీజీబీసీ చైర్మన్ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కొత్త పుట్టుగ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు నివాసం వద్ద ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ జరిగిందని, నాటి చారిత్రక అంశాలను విద్యార్థులకు వివరించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె.పాపారావు, పి.హరి, జి.విష్ణు మూర్తి, కె.ఉగాదినాయుడు, డి.అన సూయ, బి.శ్రీనుబాబు, కె.కరుణశ్రీ, డి.రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.మండలంలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం గూర్చి ఉపాధ్యాయురాలు ప్రణీత విద్యార్థులకు వివరించారు.పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర గురించి చేసిన ఉద్యమం గూర్చి ఉపాధ్యాయురాలు నాగమణి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే తెలుగు తల్లి,పొట్టి శ్రీరాములు వేషధారణ చూసి తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిందు మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే కళావతి

విశాలాంధ్ర-సీతంపేట : మండలం కిండంగి పంచాయతీ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా పాల్గొన్న ఎమ్మెల్యే కళావతి గిరిజన గ్రామాల్లో పర్యటించారు. అర్హులైనటువంటి పేద ప్రజలందరికీ జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు, సోమవారం దిగువతొత్తడి, జగ్గడుగూడ, తాళంగూడ, ఇప్పమానుగూడ, లోతుగూడ, బీరపాడు, జాతాపు పొంజాడ గిరిజన గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ, జడ్పిటిసి ఎస్ లక్ష్మి, జడ్పి కోఆప్షన్ సభ్యురాలు ఎస్ లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మోహనరావు, ఎంపీడీవో గీతాంజలి, గిరిజన సంక్షేమ శాఖ ఏ ఈ ఈ నాగభూషణ్ పాల్గొన్నారు.

ఆర్బికేల ద్వారా ధాన్యం అమ్మకాలు ప్రక్రియ చేపట్టాలి

తహశీల్దార్ సరోజిని

విశాలాంధ్ర-మెళియాపుట్టి: గ్రామాలలోని రైతులు తమ పండించిన ధాన్యాన్ని ఆయా ఆర్బికేల ద్వారా రైతులు అమ్మకాల ప్రక్రియ చేపట్టాలని తహసిల్దార్ సరోజినీ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు వీఆర్వో, గ్రామ వ్యవసాయ సహాయ కులు, వాలంటీర్లకి టెక్నికల్ అసిస్టెంట్లకి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబం ధించి జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆవిడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు ఆయా గ్రామాల పరిధిలోనున్న ఆర్ బి కే కేంద్రాల ద్వారానే ధాన్యం అమ్ముకోవాలని, దళారులకు అ(న)మ్మి మోసపోవద్దని, రైతు భరోసా కేంద్రాల ద్వారా అమ్ముకుంటేనే రైతుకి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఎంపీడీవో చంద్రకుమారి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో పారదర్శకత కోసం ప్రభుత్వం వాలంటీర్లను నియమించిందని, ధాన్యం కొనుగోలులో టెక్నికల్ అసిస్టెంట్లు వాలంటీర్లు క్రియాశీలకంగా పని చేస్తారన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ డిటీ భీమారావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వైకుంఠ రావు, పిఎసిఎస్ సీఈవో దాస్ నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, వాలంటీర్లు టాక్స్ సిబ్బంది, ఏఎంసీ, జిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-సోంపేట : సముద్రంపైనే ఆధారపడి జీవిస్తూ ప్రకృతి విలయాలకు ముందుగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ క్షణక్షణం భయం భయంగా గడుపుతున్న మత్స్యకారులను ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎస్టీ జాబితాలో చేర్పించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జెడ్పీటిసి సూరాడ చంద్రమోహన్ పేర్కొన్నారు. మత్స్యకారులను ఎస్టీలో చేర్పిస్తామని మభ్య పెట్టిందని విమర్శించారు. విశాఖలో మంగళవారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. మత్స్యకారుల అభ్యున్నతికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

ఉత్తమ వ్యక్తిత్వంతోనే ఉజ్వల భవిష్యత్

విశాలాంధ్ర-సోంపేట : ఉత్తమ వ్యక్తిత్వ వికాసమే ఉత్తమ జీవన విధానమని, సాధానతోనే జీవితానికి చోదకశక్తి లభిస్తుందని ప్రముఖ మనోవికాస నిపుణులు రాంబుడ్డి గణపతి విద్యార్థులకు హితబోధ చేశారు. మంగళవారం విశాఖపట్నంలో గల చంద్రం పాలెం ఉన్నత పాఠశాలలో మనోవికాస తరగతులు నిర్వహించారు. విద్యార్థి దశలో సానుకూల దృక్పథంతో గుణాత్మక విద్యను అభ్యసించి భవిష్యత్‌కు విజయ బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.రాజబాబు, ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి 'కృష్ణదాస్' శంకుస్థాపన

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక పురుషోత్తమ నగర్ కాలనీ ఆవరణలో వున్న కమ్యూనిటీ భవనానికి మరమ్మత్తులు పనుల కోసం మంగళవారం మాజీ మంత్రి, ధర్మాన కృష్ణదాస్ శంకుస్థాపన చేశారు. 2007వ సంవత్సరంలో నాడు ఎమ్మెల్యేగా వున్న కృష్ణదాస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారని, ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకున్న భవనాన్ని గూర్చి కృష్ణదాస్ దృష్టికి తీసుకు వెళ్ళగా, స్పందించిన ఆయన మండల నిధులతో శంకుస్థాపన చేశారని మేజర్ పంచాయితీ సర్పంచ్, బుర్లి శంకరరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ, ఆరంగి మురళీధర్, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, పొట్నూరు సాయిప్రసాద్, సదాశివుని కృష్ణ, నాగవంశం శ్రీనివాస్, అంధవరపు పాపారావు పాల్గొన్నారు.

సీఐకు అవార్డ్

విశాలాంధ్ర- ఇచ్ఛాపురం : విధి నిర్వా హణలో కనబర్చిన ప్రతిభ కు స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ డివివి సతీష్ కుమార్‌కు అవార్డ్ లభిం చింది. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్‌శాఖ అందించే ఉత్తమ సేవా అవార్డ్‌కు ఆయన్ని ఉన్నతాధి కారులు ఎంపిక చేసారు. సి.ఐకు అవార్డ్ పట్ల పట్టణ రూరల్, కవిటి పోలీస్‌స్టేషన్ల సిబ్బందితో పాటు పలువురు స్థానికులు అభినందనలు తెలిపారు.

పెద్ద చెరువులో కలుపు తొలగింపు

విశాలాంధ్ర-సోంపేట : మండలం పలాసపురం సమీపంలో గల పెద్దచెరువు అభివృద్ధికి సర్పంచ్ తడక జోగారావు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చెరువులో విపరీతంగా పెరిగిన ఔరు, కలుపు మొక్కలను తొలగించేందుకు గ్రామ యువకులతో కలిసి మంగళవారం పలు విధాలుగా కృషి చేశారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలో కొత్తవానిపేట జంక్షన్ లో రెండు బైక్‌లు ఢీకొన్న ఘటన లో ఇరువురికి తీవ్ర గాయాల య్యాయి. శ్రీకాకుళం నుంచి శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా ఒక వ్యక్తి, శ్రీముఖ లింగం వస్తున్న వ్యక్తి ఎదురెదురుగా వచ్చి ఒకరిని ఒకరు ఢీకొన్నారు. దీంతో తీవ్రగాయాలు కావడంతో వీరిని 108వాహనం ద్వారా జెమ్స్ ఆసుపత్రికి తరలించారు.

ఇక గ్రామాల్లో విస్తృత పర్యటనలు

టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-కొత్తూరు : త్వరలో టీడీపీ గ్రామాల్లో విస్తృత పర్యటనల కార్యక్రమం చేపడుతుంది వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు ముందుకు తీసుకుకువెళుందని టీడీపీ పాతపట్నం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వేంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన మాతల తన క్యాంపు కార్యాలయంలో పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడారు. పార్టీ సభ్యత్వాలు పూర్తి చేయాలన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సి ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులను ఓటర్‌లుగా నమోదుకు పార్టీ నాయకులు కృషి చేయాలన్నారు. రెండు రోజులక్రితం పార్టీ అధినేత చంద్రబాబుతో జరిగిన ముఖాముఖి విశేషాలు పార్టీ సమన్వయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కలమాట వివరించారు. ఈకార్యక్రమంలో టీడీపి రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.